నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# వికారాబాద్

గురువారం 21 డిసెంబర్ 2023
THURSDAY, DECEMBER 21, 2023 | VIKARABAD | పేజీలు PAGES : 8




## అంగన్‌వాడీల అప్‌గ్రేడ్..

సెంటర్ స్ప్రెడ్‌లో..

- తొలి సంతకం చేసిన మంత్రి సీతక్క
- మినీ అంగన్‌వాడీ కేంద్రాలు ప్రధాన కేంద్రాలుగా మార్పు
- రంగారెడ్డి జిల్లాలో ప్రధాన కేంద్రాలుగా మారనున్న 220 మినీ కేంద్రాలు
- మరికొందరు అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లను నియమించే అవకాశం
- చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారాన్ని అందించేందుకు కృషి
- గతంలో జనాభా ప్రాతిపదికన ప్రతిపాదనలు పంపిన ఐసీడీఎస్ అధికారులు



# స్పీడ్‌కు కళ్లెం

**రెండేండ్లలో 21,594 స్పీడ్‌గన్ కేసులు నమోదు**

## ఇప్పటివరకు వికారాబాద్ జిల్లాలో రూ.1.37 కోట్ల జరిమానా

- గతేడాది 12,398 కేసులు, ఈ ఏడాది ఇప్పటివరకు 9,196 కేసులు
- బీజాపూర్ హైవే పరిధిలోని మన్నెగూడ, పరిగి, బొంరాస్‌పేట, కొడంగల్ సమీపంలో స్పీడ్‌గన్స్
- వాహనాల వేగానికి చెక్ పెట్టిన పోలీసులు.. రెండేండ్లుగా తగ్గిన రోడ్డు ప్రమాదాలు
- జాతీయ రహదారిపై వేగం 60 దాటితే రూ.1035 ఫైన్

8



రోడ్డు ప్రమాదాల నివారణ కోసం పోలీస్, రవాణా శాఖ జాతీయ రహదారులపై స్పీడ్‌గన్‌లను ఏర్పాటు చేసింది. 60 కిలోమీటర్ల కంటే వేగంగా వెళ్తే సంబంధిత వాహనదారులకు రూ.1035ల జరిమానా పడుతున్నది. వికారాబాద్ జిల్లాలోని బీజాపూర్ జాతీయ రహదారిపై నాలుగు చోట్ల స్పీడ్ గన్స్‌లను ఏర్పాటు చేసి వాహనాల వేగానికి కళ్లెం వేశారు. మన్నెగూడ, పరిగి, బొంరాస్‌పేట, కొడంగల్ ప్రాంతాల్లో స్పీడ్ గన్ యంత్రాలను ఏర్పాటు చేసి నిర్ణీత వేగానికి మించి వెళితే జరిమానాలను విధిస్తున్నారు. గడిచిన రెండేండ్లలో వాహనదారులకు రూ.1.37 కోట్ల జరిమానాలు పడ్డాయి. 2022లో 12,398 కేసులు నమోదు కాగా, ఈ ఏడాది ఇప్పటివరకు 9196 కేసులు నమోదయ్యాయి. వాహనం వెళ్లిన స్పీడ్, తేదీ, సమయం, ఎంత దూరం నుంచి ఫొటో తీసింది, స్పీడ్ లిమిట్, వెహికల్ లైసెన్స్, నంబర్ ప్లేట్ వివరాలతోకూడిన జరిమానా వివరాలను వాహనదారులకు నేరుగా ఇంటికి పంపిస్తున్నారు. గతంలో బీజాపూర్ జాతీయ రహదారిపై నిత్యం ఏదో ఒక ప్రమాదం జరుగుతుండగా, ఎంతో మంది మృత్యువాత పడిన సంఘటనలు ఉన్నాయి. స్పీడ్‌గన్స్ అమల్లోకి తీసుకురావడం వల్ల రోడ్డు ప్రమాదాలు చాలావరకు తగ్గాయి.

– వికారాబాద్, డిసెంబర్ 20 (నమస్తే తెలంగాణ)



# క్రిస్మస్ కానుకలు రెడీ



- పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్న జిల్లా మైనార్టీ శాఖ
- 19,500 మందికి గిఫ్ట్ ప్యాక్‌లను పంపిణీ చేసేలా చర్యలు
- రూ.39లక్షలతో క్రిస్మస్ విందు
- కలెక్టర్ ఆధ్వర్యంలో పర్యవేక్షణ
- నియోజకవర్గాలకు ప్రత్యేకాధికారుల నియామకం
- బీఆర్ఎస్ ప్రభుత్వ ఆనవాయితీనే కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

7

క్రిస్మస్ కానుకలొచ్చాయ్.. రంగారెడ్డి జిల్లాలోని అర్హులైన 19,500 మంది నిరుపేదలకు పంపిణీ చేసేందుకు మైనార్టీ శాఖ ఏర్పాట్లు చేస్తున్నది. 36 చోట్ల క్రిస్మస్ విందులకూ ప్రభుత్వం రూ.39 లక్షలను కేటాయించింది. గిఫ్ట్‌లను పంపిణీ చేసేందుకు నియోజకవర్గాలకు ప్రత్యేకాధికారులను నియమించింది. పేదలు దసరా, రంజాన్, క్రిస్మస్ వేడుకలను సంతోషంగా నిర్వహించుకోవాలన్న గత బీఆర్ఎస్ ప్రభుత్వ ఆనవాయితీనే కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తున్నది. ఈ గిఫ్ట్ ప్యాక్‌ల పంపిణీ కార్యక్రమం కలెక్టర్ పర్యవేక్షణలో జరుగనున్నది. త్వరలో ఈ గిఫ్ట్ ప్యాక్‌లను పంపిణీ చేసేలా సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

– రంగారెడ్డి, డిసెంబర్ 20 (నమస్తే తెలంగాణ)